నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

సోమవారం 11 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 11, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 8




ఆలయంలో కొలువు తీరిన స్వయంభూ శ్రీ కంకలమ్మ దేవి అమ్మవారు

.. మధ్యపేజీలో

అల్లు బండ వద్ద కోరికలు కోరి బండ లేపుతూ..



శ్రీ కంకలమ్మ జాతరకు భారీగా వస్తున్న జన సందోహం

- తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

# భక్తజనసంద్రం.. కంకలమ్మ క్షేత్రం

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా** కౌటాల మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ కంకలమ్మ–కేతేశ్వర జాతర ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు పోటెత్తగా గుట్ట జనసంద్రమైంది. అమ్మవారికి ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తులు.. డప్పు చప్పుళ్ల నడుమ బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఇక ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. **- కౌటాల/చింతలమానేపల్లి, డిసెంబర్ 10**



కెరమెరిలో పత్తిని కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు

- నిబంధనలు ఉల్లంఘించి పత్తి కొనుగోళ్లు
- ఇష్టారీతిన ధర చెల్లిస్తున్న వ్యాపారులు
- తేమ పేరిట కోత.. నష్టపోతున్న రైతులు
- గుట్టుచప్పుడు కాకుండా మహారాష్ట్రకు తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని అధికారులు

.. మధ్యపేజీలో

# పల్లెల్లో దళారుల దందా

**పత్తి కొనుగోళ్లు** ప్రారంభమయ్యాయే లేదో.. దళారులు దందాకు తెరలేపారు. మార్కెట్ యార్డుల్లోనే కొనాలన్న నిబంధనను ఉల్లంఘించి పల్లెల్లో దర్జాగా కాంటాలు పెట్టేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ. 7100 ధర నిర్ణయించగా, ఏమాత్రం లెక్క చేయకుండా తమకు తోచినంత చెల్లిస్తున్నారు. ఇక తేమ పేరిట ఇష్టారీతిన కోత విధిస్తుండగా, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **- కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ)**

# సామూహిక వ్రతాలు..

- గోదావరిలో పుణ్యస్నానాలు.. కార్తీక దీపాలు వదిలిన మహిళలు
- గూడెం రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తుల సందడి

..8లో



దండేపల్లి : సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు